
RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 175

మంగళవారం, జూన్ 09, 2026 , పేజీలు - 4 వెల : 2/-




# రూ.1,674.74 కోట్ల అభివృద్ధి

## పనులకు సీఎం రేవంత్ శ్రీకారం..

**మియాపూర్‌లో రూ.161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జవీజ) ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు**

**హైదరాబాద్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జవీజ) పరిధిలో రూ.1,674.74కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మియాపూర్‌లో రూ.161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జవీజ) ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.530కోట్లతో మియాపూర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే రూ.308కోట్లతో శేరిలింగంపల్లి ఆర్వోబీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టారు. రూ.65.53కోట్లతో నిర్మించిన బాచుపల్లి ఫ్లైఓవర్‌కు సీఎం రేవంత్ ప్రారంభోత్సవం చేశారు.రూ.229 కోట్లతో ఓఆర్ఆర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు కోసం ప్రధాన వంతెన నిర్మాణం, ఓఆర్ఆర్ నుంచి కొత్త సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు.



రూ.110కోట్లతో శంకర్‌పల్లి రోడ్ వీ+ఌ నుంచి మణికొండ వరకు పైప్ లైన్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. రూ.29.25కోట్లతో కొల్లూరు ఇంటర్‌చేంజ్ సమీపంలోని రెండు రైల్వే ఓవర్ హెడ్స్(=శీదీం) వరకు నాలుగు లేన్ల అప్రోచ్ ర్యాంపుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. రూ.26.50కోట్లతో నానక్‌రామ్‌గూడ నుంచి గచ్చిబౌలి వరకు ఓఆర్ఆర్ ఎడమ వైపు ఉన్న ప్రధాన క్యారేజ్ వే విస్తరణకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికీ భూమిపూజ చేశారు.

రూ.14.40కోట్లతో మాదాపూర్, నానక్‌రామ్‌గూడలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ కొబ్బరికాయ కొట్టారు. అనంతరం మియాపూర్‌లో 'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సభకు మంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎమెల్యేలు అరికెపూడి గాంధీ, మాల్ రెడ్డి రంగారెడ్డి, నవీన్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారు

### : సీఎం రేవంత్



**హైదరాబాద్, జూన్8 :** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారు? అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారు? అని నిలదీశారు. హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరు? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బంది..? అని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారు..? అని ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జవీజ).. భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి..ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు.

## బీజేపీని ఓడించడం అంత కష్టమేమీ కాదు..

# ఇండియా కూటమి భేటీలో రాహుల్ గాంధీ

**బెంగాల్ :**నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలోని అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నెల రోజుల తర్వాత ప్రతిపక్ష కూటమి సమావేశమైంది. పశ్చిమ్ బెంగాల్ ఎన్నికల్లో ఓడిపోయిన మమతా బెనర్జీ సహా రాహుల్ గాంధీ, సోనియా, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్‌లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక, రాహుల్ గాంధీ దాదాపు పావు గంట పాటు సమావేశంలో ప్రసగించారు. ఈ సందర్భంగా కూటమిలో ఐకమత్యం గురించి ఆయన గట్టిగా చెప్పారు. కలిసుంటే బీజేపీని ఓడించగలమని పిలుపునిచ్చారు.దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల భేటీకి మొత్తం 23 పార్టీలు హాజరయ్యాయి. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడ్నరీ.. 'ఐకమత్యమే మహాబలం'అనే సందేశం ఇచ్చారు. 'కలిసుంటే బలం.. విడిపోతే పతనం' అని ఆయన నొక్కి చెప్పారు. మన ఉమ్మడి ప్రత్యర్థి అయిన బీజేపీ నుంచి ఎదురయ్యే సవాలును తిప్పికొట్టడానికి మిత్రపక్షాలు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని రాహుల్ గాంధీ హెచ్చరించారు.




అలాగే, మిత్రపక్షాలను ఒకరినొకరు కించపరచుకోవద్దని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "దేశం, రాజ్యాంగ పరిరక్షణ కోసం" బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దాదాపు 15 నిమిషాల పాటు ప్రసంగించిన రాహుల్.. 'ఓట్ చోరీ' సహా కొన్ని అంశాల్లో కూటమిలోని కొన్ని భాగస్వామ్య పార్టీల నుంచి కాంగ్రెస్‌కు సరైన మద్దతు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాల వంటి పార్టీలపై రాహుల్ అసహనం వ్యక్తం చేసినట్టు వర్గాలు తెలిపాయి.ఇక, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సంబంధించిన ఆందోళనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లాలనే ఏకాభిప్రాయానికి వచ్చింది. ఈ లేఖను వీలైనంత త్వరగా ప్రధాన కూటమి భావిస్తోంది.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష..



**హైదరాబాద్, జూన్ 08:**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2027 నాటికి ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అ న్నారు. ఇందుకు భూసేకరణ, పునరావాస పనులు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని సంబ ంధిత అధికారులను ఆదేశించారు.హైదరాబాద్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2027 నాటికి ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందుకు భూసేకరణ, పునరావాస పనులు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించి పాలమూరు ప్రాజెక్టులపై ఫాస్ట్‌ట్రాక్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం జూన్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ఉత్తమ్ అధికారులకు చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కీలక దశ డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని ఆజ్ఞాపించారు. నార్లాపూర్, ఏదుల, వట్టెం పంప్ హౌస్‌లకు తక్షణమే విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలన్నారు.

## కేబినెట్ లోకి మరో డిప్యూటీ సీఎం, స్పీకర్ మార్పు

# ముహూర్తం..!?



**హైదరాబాద్, జూన్ 08:**తెలంగాణ మంత్రి వర్గంలో మార్పులకు రంగం సిద్ధం అవుతోంది. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రతిపాదన పైన ఏఐసీసీ ఫోకస్ చేసింది. సీఎం రేవంత్ ఛాయిస్ మేరకు మార్పు లతో పాటుగా చేర్పుల దిశగా కసరత్తు జరుగు తోంది. రాష్ట్రంలో సామాజిక సమీకరణాలు.. భవిష్యత్ లెక్కల అంచనాలతో మార్పులు చేపడుతున్నారు. మరో డిప్యూటీ సీఎం పదవి తెర పైకి వచ్చింది. స్పీకర్ ను కేబినెట్ లోకి తీసుకోవాలనే ఆలోచన నడుస్తోంది. దీంతో.. కేబినెట్ లో ఇన్ - ఔట్ పైన అంచనాలు మొదలయ్యాయి.తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నారేళ్ల కాలం పూర్తయింది. మంత్రివర్గంలో ఒక సారి ఇద్దరికి.. జూబ్లీహిల్స్ బై పోల్ వేళ అజాహరుద్దీన్ కు అవకాశం దక్కింది. మరో రెండు మంత్రి పదవులు భర్తీ చేసుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఇద్దరు.. ముగ్గురు మంత్రులు ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఎక్కడా సామాజిక సమీకరణాలు దెబ్బ తినకుండా .. అందరికీ ప్రాధాన్యత ఇస్తూ కేబినెట్ ప్రక్షాళన దిశగా కసరత్తు కొనసాగుతోంది. ఇదే సమయంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ను కేబినెట్ లోకి తీసుకొని.. డిప్యూటీ సీఎం పదవి ఇస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా ఉన్నారు.

# ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 08:** ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో రవాణా శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఓవర్ లోడింగ్, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అలాగే పన్నులు చెల్లించని వాహనాలకు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే వాహనాల సీజ్‌కు ఆదేశాలు ఇస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా 10 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర స్థాయిలో రెండు స్పెషల్ స్క్వాడ్‌ల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.



స్కూల్ బస్సులు, మినీ వ్యాన్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని తెలిపారు. సామర్థ్యానికి మించి విద్యార్థులను రవాణా చేస్తే.. అలాంటి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల పన్నులు ఎగ్గొట్టే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలకు ఇకపై చెక్ పెడతామన్నారు.

# "నెతన్యాహుకు వేరే దారి లేదు..

## ఇరాన్ డీల్‌ను అంగీకరించాల్సిందే"

### : ట్రంప్ సంచలన కామెంట్లు



**అమెరికా:**మధ్యప్రాచ్య సంక్షోభానికి ముగింపు పలికేలా అమెరికా-ఇరాన్ మధ్య సాగుతున్న దౌత్యప రమైన చర్చలు సరికొత్త మలుపు తిరిగాయి. ఇరాన్‌తో వాషింగ్టన్ కుదుర్చు కోబోయే ఎలాంటి శాంతి ఒప్పందాన్నైనా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించక తప్పదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. 'ఇక్కడ ప్రతి విషయాన్నీ నేనే శాసిస్తాను' అని నెతన్యాహుకు గట్టి వార్నింగ్ ఇచ్చిన ట్రంప్.. ఒకవేళ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై కమాండో దాడులు లేదా కఠిన నావికా దిగ్బంధనానికి వెనుకాడబోమని హెచ్చరించారు.మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం ముదురుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో అమెరికా కుదుర్చుకోబోయే శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కచ్చితంగా అంగీకరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

# "సంక్షేమం" వాయిదా..

**అమరావతి :** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం నేపథ్యంలో రేపు తిరుపతిలో జరగాల్సిన సంక్షేమం బహిరంగ సభను వాయిదా వేసింది. భాగస్వామ్య పార్టీలతో చర్చించిన అనంతరం టీడీపీ అధినేత, సీఎం చంద్ర బాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారు. కూటమి పాలనకు రెండేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా తిరుపతి, విశాఖ, అమరావతిలో సభలు నిర్వహించాలని కూటమి పార్టీలు ఇటీవల నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి వేదికగా జూన్ 9వ తేదీ జరగాల్సిన సంక్షేమం బహిరంగ సభను వాయిదా వేసింది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమం సభను వాయిదా వేయాలని నిర్ణయించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్‌తో చర్చించిన తర్వాత చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు.



ఏపీలో కూటమి సర్కారుకు రెండేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో మంగళవారం రోజున తిరుపతిలో సంక్షేమం సభ నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. అయితే విశాఖలో విషాదం చోటుచేసుకోవటంతో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా రేపు విశాఖపట్నం వెళ్లనున్నారు. ఘటనాస్థలిని పరిశీలి ంచి.. బాధి తులను పరామర్శించనున్నారు.మరోవైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనకు 12 ఏళ్లు పూర్తి కావటం.. ఏపీలో కూటమి సర్కారు రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో కూటమి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్ణయిం చుకున్నాయి.

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్,జూన్,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి దరఖాస్తుల్లో పెన్షన్లు 15, భూభారతి 24, ఇందిరమ్మ ఇండ్లు 15, ఇతర 40, మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# కర్నాల్‌పల్లి, చందాయిపేటల్లో ఆధ్యాత్మిక వైభవం: పూజల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి






**చేగుంట, జూన్ 08 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల పరిధిలోని కర్నాల్‌పల్లి, చందాయిపేట గ్రామాల్లో సోమవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆ యా గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దుబ్బాక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా కర్నాల్‌పల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చందాయిపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ దుర్గమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని , గ్రామాల్లో పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుళ్లను ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కురుమ సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వల్లూరు గ్రామంలో మద్యపాన నిషేధం





**చేగుంట జూన్ 8 మెదక్ టుడే న్యూస్** నార్సింగ్ మండల్ వల్లూరు గ్రామంలో మద్యం అమ్ముతే 10000 రూపాయల జరిమానా మద్యం గ్రామంలో విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ దొరుకుతుందని యువత మత్తుకు బానిస అవుతున్నారని గ్రామ ప్రజలు మద్యం అమ్మ వద్దని అందరూ కలిసి తీర్మానం చేయడం జరిగింది ఎవరు కూడా గ్రామంలో దుకాణదారులు మాధ్యం అమ్మ వద్దని మిగతా వారు ఎవరు అయినా మద్యం అమ్మినచో 10000 జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్ ఉప సర్పంచ్ రేఖ మధు పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు అందరు కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగినది

# వర్షపు నీటి చుక్కలను భూమిలోకి ఇంకించేలా ప్రతి ఇంటి ముందట ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పిలుపు**





**చేగుంట, జూన్ 08 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేగుంట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన అదనపు కలెక్టర్ ని చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్, ఇ-వ్యర్థాల వల్ల పర్యావరణానికి జరుగుతున్న ముప్పును వివరిస్తూ, వర్షపు చుక్కలను భూమిలోకి ఇంకించేలా ప్రతి ఇంటా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని, కొత్త ఇళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడే మొక్కలు నాటాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలోనే పర్యావరణ రక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు "బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం నేరం" అనే గ్రామ పంచాయతీ గోడపత్రికను (పోస్టర్‌ను) అదనపు కలెక్టర్ నగేష్, సర్పంచ్ స్రవంతి సతీష్, అధికారులతో కలిసి ఉమ్మడిగా విడుదల చేశారు. ఈ సభలో సర్పంచ్ స్రవంతి సతీష్ మాట్లాడుతూ, మానవ మనుగడకు పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిస్తూనే, గ్రామంలో పన్నుల వసూళ్లు, ఇతర పనుల నిర్వహణ కొరకు "బిల్ కలెక్టర్లు" లేరని, ఆ కొరతను త్వరగా తీర్చాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే ఘన వ్యర్థాల నిర్వహణ 2026 నూతన విధి విధానాలను అనుసరించి గృహ స్థాయిలో తడి (ఆకుపచ్చ), పొడి (నీలం), హానికర (నలుపు), మరియు శానిటరీ (ఎరుపు) అని 4 రకాల బకెట్లలో వ్యర్థాలను ఎలా వేరు చేయాలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ గ్రామస్తులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. వర్షాకాలం సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఓటర్ల జాబితా సవరణ, బడిబాట వంటి 9 కీలక అంశాలపై మాట్లాడినారు. ఈ సభలో.. ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంఈఓ నీరజ, ఏవో హరిప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్ లు, ఏ ఎన్ ఎమ్ లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చుతామని ఉమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు.

## చేగుంటకు నూతనంగా వచ్చిన తహసిల్దాన్ని కలిసిన ఎమ్మార్పీస్ నాయకులు



**చేగుంట జూన్ 8 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలంకు నూతనంగా వచ్చిన తహసీల్దార్ బల్ లక్ష్మీ ని ఎమ్మార్పీఎస్ చేగుంట మండల కమిటీ నాయకులు ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అద్యక్షులు దళిత రత్న కొలుపుల రామస్వామి మాదిగ అద్వర్యం లో తహసీల్దార్ బల్ లక్ష్మీ ని శలువతో సన్మానం చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాలకు మీసహాయ సహకరలు ఉండలని అన్నారు అందుకు తాసిల్దార్ స్పందిస్తూ ఎప్పుడు ప్రజలకు సహకారం సేవలు అందిస్తాం అని అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అద్యక్షులుదళిత రత్న కొలుపుల రామస్వామి మాదిగ. ఉపద్యక్షులు నిల రాములు మాదిగ,కార్యదర్శి పేదింటి స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రుక్మాపూర్ కార్యదర్శి పేదింటి బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాలకు మీసహాయ సహకరలు ఉండలని అన్నారు అందుకు తాసిల్దార్ స్పందిస్తూ ఎప్పుడు ప్రజలకు సహకారం సేవలు అందిస్తాం అని అన్నారు.

# షాద్‌నగర్ గ్రేడ్--1 గ్రంథాలయానికి విలువైన పుస్తకాల విరాళం

**- ఫెమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో 10 విలువైన గ్రంథాల అందజేత**
**- గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి --డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు**
**- (స్పెషల్ కరస్పాండెంట్)**





**షాద్‌నగర్,జూన్,8, మెదక్ టుడే న్యూస్:**
షాద్‌నగర్ పట్టణంలోని గ్రేడ్--1 గ్రంథాలయానికి ఫెమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో విలువైన పుస్తకాలను అందజేశారు. మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు అలియా సుల్తానా, సబియా సుల్తానాలు తమ తల్లిదండ్రులు సయ్యద్ సుల్తాన్ అజీముద్దీన్ మరియు అఫ్జల్ ఉన్నీసా బేగంల జ్ఞాపకార్థం ఈ పుస్తకాలను గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా అలియా సుల్తానా మాట్లాడుతూ, పుస్తకాలు విజ్ఞానానికి నిలయాలని, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చదవడం ద్వారా వ్యక్తిత్వ వికాసంతో పాటు సమాజ సేవకు అవసరమైన జ్ఞానం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ, "గ్రంథాలయాలు దేవాలయాల కన్నా మిన్న అని, గ్రంథాలయ పఠనాన్ని అలవర్చుకున్నవారు ప్రపంచాన్ని జయించగలరనీ, కుల, మత, వర్ణ, వర్గ, రాజకీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమానంగా జ్ఞానాన్ని అందించే కేంద్రాలు గ్రంథాలయాలే" అని అన్నారు. సమాజంలో చదువుపై ఆసక్తి పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, మరింత మంది దాతలు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మదన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను అందజేయడం అభినందనీయమని అన్నారు. ముస్లిం మైనారిటీ మహిళలు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాల పట్ల ఆసక్తి కనబరచడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రంథాలయం ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఆదివారం మాత్రమే సెలవు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్ తెలుగు అనువాద గ్రంథం, నమాజ్ నిర్వహణ విధానంపై గ్రంథం, ప్రవక్త మహమ్మద్ బోధనలపై గ్రంథం, ఇంగ్లీష్--తెలుగు, తెలుగు--ఇంగ్లీష్ నిఘంటువులుతో పాటు మొత్తం 10 విలువైన గ్రంథాలను గ్రంథాలయానికి అందజేశారు.కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీనివాస్, కోశాధికారి రవి గౌడ్, సహాయ కోశాధికారి కత్తి శేఖరప్ప, డైరెక్టర్లు శివరాములు యాదవ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీనివాస్ సమన్వయం వహించారు.అనంతరం ఫెమినా మహిళా సేవా మండలి సభ్యులు పర్వీన్ బేగం, షబానా బేగం, రుబీనా బేగం, తన్వీర్ బేగం, ఉమేరా, నస్రీన్ బేగం లతో పాటు 30 మందికి పైగా ముస్లిం మైనారిటీ మహిళలు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక ప్రదర్శనను తిలకించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పుస్తకాలపై ఆసక్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం సమాజంలో పఠన సంస్కృతిని ప్రోత్సహించడమే కాకుండా, గ్రంథాలయాల అభివృద్ధికి దాతలను ప్రేరేపించే ఆదర్శప్రాయ కార్యక్రమంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## దుర్గ భవాని అమ్మ వారిని దర్శనం చేసుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట జూన్ 08 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం చందాయిపేట్ లో జరుగుతున్నటువంటి దుర్గాభవాని ఉత్సవ0లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ నగేష్ గుప్తా,ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నం ఆంజనేయులు, స్టాలిన్ నర్సింలు,మొహమ్మద్ ముజామిల్, బల్ రెడ్డి, అయిత పరంజ్యోతి, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, వివిధ గ్రామాల సినీయర్ నాయకులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్‌గా సరాపు రమేష్ కుమార్ నియామకం

**- (స్పెషల్ కరస్పాండెంట్)**

**హైదరాబాద్,జూన్,8, మెదక్ టుడే న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్‌గా సరాపు రమేష్ కుమార్‌ను నియమిస్తున్నట్లు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లోని చింతల్‌బస్తీలో గల మహాసభ రాష్ట్ర కార్యాలయంలో రమేష్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా మాట్లాడుతూ, సేవా దృక్పథంతో పనిచేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి కృషి చేసే వారికి మహాసభ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. నూతనంగా నియమితులైన సరాపు రమేష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు



అప్పగించిన పదవికి వన్నె తెచ్చే విధంగా నిబద్ధతతో పనిచేస్తానని చెప్పారు. గతంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే షాద్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సేవలందిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ ఆర్యవైశ్య జనాభా వివరాలతో ప్రత్యేక సావనీర్ పుస్తకాన్ని రూపొందించడం తమ ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటని చెప్పారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉప్పల బగాయత్ చైర్మన్ పి. ఆనంద్‌బాబు, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిలకంటి కిరణ్‌కుమార్, బిక్కుమల్ల శ్రీనివాస్, బస్సు మహేష్, బాదం సుధాకర్, బండారు గుబ్బ శ్రీనివాసులు, గుబ్బ సురేష్, కల్పకూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 95 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**- చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు**
**- అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- జిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్,జూన్,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)** జిల్లా లో ధాన్యం కొనుగోళ్లు 95 శాతం పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 82,251 మంది రైతుల నుంచి 3,80,358 .240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,65,394 మంది రైతులకు 694,32 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు, హమాలీని ధాన్యం కొనుగోళ్లు నడుస్తున్న కేంద్రాల్లో ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,సివిల్ సప్లై శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు,ఆర్డీవోలు, తహశీల్దార్లు,ధాన్యం సేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్,జూన్,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)** వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల పిల్లి కొట్యాల్ ఏరియాలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జి జి హెచ్ ఎస్ సూపరిండెంట్ డాక్టర్ సునీత, ఆధ్వర్యంలోనిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ షర్మిల, జి జి హెచ్ ఎస్ ఆర్ ఎం ఓ రేవతి డి సి హెచ్ ఎస్ శివదయాల్, ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా హెచ్ ఓ డి జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్ర కుమార్, డాక్టర్ రాజేశ్వరి , మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ పావని, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. బోస్ రాజశేఖర్ , బోని, కౌన్సిలర్ విశ్వం లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల కోసం చర్చించడం జరిగింది అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, , ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి, వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్,జూన్,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)** ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను




పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ గఫార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృగశిరకార్తె : చేపలకు భారీ డిమాండ్ - 200 శాతం పెరిగిన ధరలు - అయినా జోరుగా కొనుగోళ్లు



**మహబూబాబాద్ జిల్లా :** రోహిణి కార్తె ఎండలకు అల్లాడిపోయిన జనం మృగశిర కార్తె రాకతో ఊపిరి పీల్చుకుంటున్నారు. మృగశిర కార్తె అంటేనే చేపల కార్తె అనేది నానుడి. ప్రతి ఏటా మృగశిర కార్తె తొలిరోజున ప్రజలంతా చేపలు తినటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ సందర్భంగా చేపలకు భారీగా డిమాండ్? పెరిగింది. చేపల ధరలు ఆకాశాన్నంటాయి. నల్గొండ, మిర్యాలగూడలోని మార్కెట్లలో చేపల రేట్లు ఒక్కసారిగా పెరిగి ఆకాశానంటుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈరోజు వాటి ధరలు 200 శాతం అధికమయ్యాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేపలు కొనుగోలు చేయటానికి సిద్ధమయ్యారు. దీంతో రాష్ట్రంలోని పలు మార్కెట్లలో రద్దీ ఏర్పడింది. ధరలు పెరిగినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజలు చేపలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు. చేపల విక్రయాలతో సందడి వాతావరణం : పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపల విక్రయాలు కొనసాగాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. పరిసర గ్రామాల చెరువుల నుంచి తీసుకువచ్చిన విభిన్న రకాల చేపలను వ్యాపారులు కోల్ బెల్ట్?లో విక్రయించగా, సాధారణ రోజుల కంటే అధిక రేట్లు ఉన్నప్పటికీ కొనుగోలు చేయక తప్పడం లేదని కొనుగోలుదారులు చెప్పారు. రామగుండం, గోదావరిఖని, 8వ కాలనీలో ఎక్కడ చూసినా చేపల విక్రయాలతో సందడి వాతావరణం నెలకొంది. చెరువుల వద్దే చేపల అమ్మకం : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మార్కెట్లు, రైతు బజార్లలో చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కట్టారు. మృగశిర కార్తెను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు పెద్ద ఎత్తున చేపలు తెప్పించి అమ్మారు. మార్కెట్లో మామూలు రోజుల్లో రొయ్యలు, బంగారు తీగలు కిలో రూ. 160 విక్రయించే వ్యాపారులు నేడు రూ. 200లకు విక్రయించారు. అదే నల్ల చేప అయితే రూ. 400 చొప్పున అమ్మారు. చెరువు దగ్గర కిలోకు రూ. 160కి చేపలు లభ్యమవుతుండటంతో జనం చెరువుల వద్దకే పెద్ద ఎత్తున వెళ్లి కొనుగోలు చేశారు. "మా తాతల కాలం నుంచే మృగశిర కార్తెకి చేపలు తినేవారు. అప్పటి నుంచి వచ్చిన ఆనవాయితీనే ఇప్పటివరకు కొనసాగుతుంది. అందుకే ఈరోజు జనం చేపలను కొనుగోలు చేస్తున్నారు. ఆరోగ్యంగా కూడా మంచే జరుగుతుందని నమ్మకం" – పైడయ్య, స్థానికుడు ఉత్సాహంగా చేపల వేట : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గోపాలపురంలో మృగశిర కార్తె సందడి తెల్లవారుజామున నుంచే కనిపించింది. గ్రామంలోని 'తుర్సవారి చెరువు'లో స్థానికులు, జాలర్లు తెగ ఉత్సాహంగా చేపల వేట సాగించారు. చెరువుల నుంచి అప్పుడే పట్టిన తాజా చేపలను కొనుగోలు చేయడానికి జనం ఎగబడ్డారు. మరోవైపు కొత్తగూడ మండల కేంద్రంలో చేపల మార్కెట్లు జనంతో కిటకిటలాడాయి. మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని, కిలోల కొద్దీ చేపలను కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. అలాగే ప్రసిద్ధ 'పాఖాల చెరువు' నుంచి భారీ సైజు చేపలను మార్కెట్‌కు తీసుకురావడంతో జనం వాటిని కొనేందుకు అమితాసక్తి చూపారు. ధర ఎంతైనా సరే మృగశిర వేళ ముక్క లేనిదే ముద్ద దిగదంటూ ప్రతి ఇల్లూ చేపల పులుసు, ఫ్రైలతో పాటు వివిధ రకాల ఘుమఘుమలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. పెద్దల విశ్వాసం ఇదే : సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తె అంటారు. ఎండాకాలం ముగిసిన తర్వాత తొలకరి జల్లులు, వర్షాలు మొదలయ్యే సమయం ఇది. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు సంభవించడంతో, శరీరంలో కూడా అనేక మార్పులు సంభవిస్తాయి. రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. సీజనల్ వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు తలెత్తే అవకాశం ఉంది. అందుకే మృగశిర కార్తె రోజున ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు చేపలను విరివిగా తినాలని పెద్దలు చెబుతుంటారు. దీనివల్ల శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

# తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు - జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశం



తెలంగాణ రైతాంగానికి చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించాయి. ఇప్పటికే బంగాళాఖాతం, కేరళ, తమిళనాడు, కర్ణాటకలో నైరుతి పవనాలు పూర్తిగా విస్తరించగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించాయి. తెలంగాణకు సకాలంలోనే నైరుతి : ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఈసారి కేరళ తీరాన్ని నాలుగు రోజులు ఆలస్యంగా తాకిన తెలంగాణలోకి మాత్రం సకాలంలో ప్రవేశించాయి. నైరుతి ఆగమనంతో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉంది. జూన్ 4న కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు జూన్ 06 ఏపీలోని రాయలసీమ ప్రాంతంలోకి ప్రవేశించడంతో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రాకకు ముందునుంచే తెలంగాణలోని పలు గ్రామాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్?నగర్?లో వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఎండ వేడికి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. నైరుతి రుతుపవనాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ఉంటుంది. అది ఎలా అంటే కొన్ని అంశాలను పరిశీలిస్తే మనకు లోతుగా అవగాహన వస్తుంది. వ్యవసాయ రంగానికి ఊతం : భారతదేశంలోని ప్రధానంగా పండించే వరి, పత్తి, మిరప, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాల సాగు పూర్తిగా ఈ కాలం వర్షాలపైనే ఆధారపడి ఉంటుంది. దేశంలో కోట్లాది మంది రైతులు, వ్యవసాయ కూలీల బతుకుదెరువు ఈ నైరుతి రుతుపవనాల కదలికలపైనే ఉంటుంది. నీటి వనరుల పునరుద్ధరణ : ఈ కాలంలో కురిసే విస్తారమైన వర్షాల వల్ల ఎండిపోయిన బావులు, బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులు, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఈ వర్షాల వల్లే జలకళను సంతరించుకుంటాయి. వీటి వల్ల మత్స్య సంపద (స్థానిక వనరు) పెరిగి ఆదాయం సమకూరుతుంది. గ్రామాల్లోని చేతివృత్తులకు పని లభిస్తుంది. నీటితోనే బతుకు : దీంతో గీత కార్మికులకు ఉపాధి మరింత మెరుగవుతుంది. రైతులు సాగుకు ఉపయోగించే పనిముట్ల మరమ్మతుల అవసరం పడుతుంది. దీంతో విశ్వబ్రాహ్మణులకు ఉపాధి పెరగడంతో ఆదాయం పొందుతారు. ఇలా ఒక్కటి కాదు గ్రామంలో ఉన్న అన్ని సామాజిక వర్గాల వారికి, చేతి వృత్తులకు నీటితో వీడదీయలేని అనుబంధం ఉంది. ఆర్థిక వ్యవస్థకు బలం : ఈ వానల వల్ల పంటలు ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో తగినంత ఆహార ధాన్యాలు ఉంటే ఆహార కొరత రాకుండా ఉంటుంది. దీని వల్ల దేశంలో ఆహార కొరత ఉండదు. పంటలు బాగా పండితే మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మానవుడి కొనుగోలు శక్తికి తగినట్లుగా అదుపులో ఉంటాయి. పర్యావరణం, విద్యుత్ ఉత్పత్తి : జలాశయాల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల తక్కువ ఖర్చుతో జలవిద్యుత్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో థర్మల్? విద్యుదుత్పత్తి తగ్గి బొగ్గు మండిచడం తగ్గుతుంది. దీని వల్ల కాలుష్యం తగ్గి పచ్చదనం పెరుగుతుంది. ఇంకా అనేక లాభాలు ఉన్నాయి. కండలు కరిగే వేసవి కాలం తర్వాత వచ్చే నైరుతి గాలులు భూతాపాన్ని తగ్గించి, పకృతి మొత్తాన్ని పచ్చదనంతో నింపుతాయి. ఇది ఒకరకంగా అద్భుతమైన శక్తి అనే చెప్పాలి.

# మృగశిరకార్తె : చేపలకు భారీ డిమాండ్- 200 శాతం పెరిగిన ధరలు - అయినా జోరుగా కొనుగోళ్లు

ప్రతి ఏటా మృగశిర కార్తె తొలిరోజున ప్రజలంతా చేపలు తినటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ సందర్భంగా చేపలకు భారీగా డిమాండ్ పెరిగింది. చేపల ధరలు ఆకాశాన్నంటాయి. నల్గొండ, మిర్యాలగూడలోని మార్కెట్లలో చేపల రేట్లు ఒక్కసారిగా పెరిగి ఆకాశానంటుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈరోజు వాటి ధరలు 200 శాతం అధికమయ్యాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేపలు కొనుగోలు చేయటానికి సిద్ధమయ్యారు. దీంతో ఆ మార్కెట్లలో రద్దీ ఏర్పడింది. ధరలు పెరిగినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజలు చేపలను కొనటానికి మొగ్గు చూపారు. చేపల విక్రయాలతో సందడి వాతావరణం : పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపల విక్రయాలు కొనసాగాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద



ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. పరిసర గ్రామాల చెరువుల నుంచి తీసుకువచ్చిన విభిన్న రకాల చేపలను వ్యాపారులు కోల్ బెల్ట్?లో విక్రయించగా, సాధారణ రోజుల కంటే అధిక రేట్లు ఉన్నప్పటికీ కొనుగోలు చేయక తప్పడం లేదని కొనుగోలుదారులు చెప్పారు. రామగుండం, గోదావరిఖని, 8వ కాలనీలో ఎక్కడ చూసినా చేపల విక్రయాలతో సందడి వాతావరణం నెలకొంది. పెద్దల విశ్వాసం ఇదే : సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తె అంటారు. ఎండాకాలం ముగిసిన తర్వాత తొలకరి జల్లులు, వర్షాలు మొదలయ్యే సమయం ఇది. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు సంభవించడంతో, శరీరంలో కూడా అనేక మార్పులు సంభవిస్తాయి. రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. సీజనల్ వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు తలెత్తే అవకాశం ఉంది. అందుకే మృగశిర కార్తె రోజున ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు చేపలను విరివిగా తినాలని పెద్దలు చెబుతుంటారు. దీనివల్ల శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

# నెల గడిచినా లభించని కల్పన ఆచూకీ

హైదరాబాద్, జూన్ 08: విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజను హత్య చేసి.. ఆ ఇంట్లోని నగలతో ఉడాయించిన పని మనిషి, ప్రధాన నిందితురాలు కల్పన ఆచూకీ నేటికి లభ్యం కాలేదు. ఈ హత్య జరిగి నెల రోజులు గడిచినా నిందితురాలు ఆచూకీ కనిపెట్టక పోవడంతో పోలీసులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో ఇప్పటి వరకు ఒకరిని మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు చెప్పిన వివరాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టిన.. ప్రధాన నిందితురాలు కల్పన జాడ మాత్రం పోలీసులు కనుక్కోలేక పోయారు. మాజీ ఐపీఎస్ భార్య హత్య కేసులో నేపాల్‌కు చెందిన సృజన సాయి మాస్టర్ మైండ్‌గా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో జైలులో ఉన్న సృజన్ సాయి.. బయటికి వచ్చిన తర్వాత ఒక ముఠాను ఏర్పాటు చేసుకున్నాడు. సదరు ఐపీఎస్ అధికారి నివాసంలో పక్కా ప్లాన్ ప్రకారమే కల్పనను అతడు పనిలో చేర్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మరో వైపు నేపాల్‌లోని నిందితురాలు కల్పనా ఇంటిని హైదరాబాద్



పోలీసులు గుర్తించారు. గత కొన్ని సంవత్సరాలుగా భర్త, పిల్లలకు కల్పన దూరంగా ఉంటున్నట్లు ఆ కుటుంబ సభ్యులు చెప్పిన సమాధానాల ఆధారంగా హైదరాబాద్ పోలీసులు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ కల్పన ఈ చోరీలు చేస్తున్నట్లు వారు గుర్తించారు. కల్పన కోసం పోలీసులు చేపట్టిన గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ హత్య ఘటన తరువాత రాష్ట్రవ్యాప్తంగా నివసిస్తున్న నేపాలీలా డేటాను తెలంగాణ పోలీసులు వెలికి తీశారు. రాష్ట్రంలో మొత్తం 63 కేసుల్లో 170 మంది నేపాలీలు నిందితులుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎబోలా అలర్ట్ స్క్రీనింగ్ కట్టుదిట్టం

హైదరాబాద్, జూన్8 : ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. (సొమవారం) రాష్ట్ర సచివాలయంలో ఎబోలా అప్రమత్తతపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగిటివ్ వచ్చిందని.. మరోసారి నమూనాల కోసం పరీక్ష చేశామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఐసోలేషన్ సదుపాయాలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఎబోలా టెస్టింగ్ కిట్లు అందాయని.. పరీక్షలు ప్రారంభించినట్లు సీసీఎంబీ అధికారులు తెలిపారు. తప్పుడు చిరునామాలు ఇచ్చే ప్రయాణికులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి దామోదర్ హెచ్చరించారు.



ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద చర్యలు చేపట్టాలని అధికారులను.. మంత్రి ఆదేశించారు. ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషా సిబ్బందిని విమానాశ్రయంలో ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం ఆరోగ్యం -- పోలీసు -- ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎబోలా నివారణకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందొద్దని.. అపోహలు నమ్మొద్దని చెప్పారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలతో తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

# తెలంగాణ స్కూల్ అకడమిక్ క్యాలెండర్ విడుదల

తెలంగాణలోని పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈసారి కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్యాలెండర్‌లో పెద్దపీట వేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో.. క్యాలెండర్‌లోనే ప్రతిరోజూ క్రీడలు, ఆటలు నిర్వహించాలనే నిబంధనను విద్యాశాఖ పొందుపరిచింది. కొత్త నిబంధనల ప్రకారం.. పాఠశాలల్లో పిల్లలకు సాధారణ బోధనతో పాటు ప్రతిరోజూ క్రీడలు నిర్వహించాలి. విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచేందుకు కథల పుస్తకాలు, పత్రికలు, మ్యాగజైన్లు లాంటి వాటిని రోజుకు అరగంట పాటు చదివించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వీటితో పాటు, ప్రార్థన సమయంలో లేదా అది పూర్తయిన తర్వాత తరగతి గదిలో ఐదు నిమిషాల పాటు విద్యార్థులకు యోగా లేదా ధ్యానం చేయించటం తప్పనిసరి చేశారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు మొత్తం 227



రోజుల పాటు పనిచేస్తాయి. పదో తరగతి సిలబస్‌ను 2027 జనవరి 10వ తేదీ నాటికి, మిగిలిన తరగతులకు ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని అధికారులు గడువు విధించారు. వచ్చే ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలలకు చివరి పనిదినంగా ఉంటుంది. వచ్చే సంవత్సరం ఏప్రిల్ 24 నుంచి జూన్ 13వ తేదీ వరకు (2027) వేసవి సెలవులు ఉంటాయి. 2027 మార్చి 15 నుంచి చివరి పనిదినం వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. తొలిసారిగా ఈ ఒంటిపూట బడుల తేదీలను విద్యా క్యాలెండర్‌లోనే ముందుగా ప్రకటించడం విశేషం. ఇక ప్రతి నెలా మూడో శనివారం విద్యార్థులకు నో బ్యాగ్ డేగా అమలు చేస్తారు. అదే రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశాలు కూడా జరపాలి. 1 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు భోజన విరామం తర్వాత సెప్టెంబరు వరకు ప్రతిరోజూ ఒక సబ్జెక్టుపై ప్రత్యేకంగా రెమిడియల్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. దీనివల్ల చదువులో వెనుకబడిన విద్యార్థులు సబ్జెక్టులపై అవగాహన పెంచుకునే అవకాశం లభిస్తుంది. కాగా.. మే 14న ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 19 వరకు కొనసాగించాలని విద్యాశాఖ ఆదేశించింది. అలాగే.. గత ఏడాది స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను 6 నుంచి 7కు పెంచగా.. ఈసారి మళ్లీ వాటిని 6కు తగ్గించారు. ఈ సమావేశాలు జులై, ఆగస్టు, సెప్టెంబరు, నవంబరు, డిసెంబరు, ఫిబ్రవరి నెలల్లో జరుగుతాయి. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు వివిధ సైన్స్ ప్రదర్శనల షెడ్యూల్‌ను క్యాలెండర్‌లో చేర్చారు. రాష్ట్రీయ బాల వైజ్ఞాదృక్పథాన్ని పెంపొందించేందుకు వివిధ సైన్స్ నిక ప్రదర్శన 2025-26 జాతీయస్థాయి ఎగ్జిబిషన్‌ను అక్టోబరులో నిర్వహించనున్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి జిల్లా స్థాయి పోటీలను నవంబరు లేదా డిసెంబరులో, రాష్ట్రస్థాయి పోటీలను డిసెంబరు లేదా జనవరిలో జరుపుతారు. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2027 జనవరిలో నిర్వహించనున్నారు.

# చేప మందు పంపిణీ.. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భద్రతను పరిశీలించిన సీపీ సజ్జనార్

హైదరాబాద్, జూన్ 8: చేప మందు పంపిణీ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు, కౌంటర్లు, మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును పరిశీలించారు. సీపీతో పాటు జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేప మందు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. దీంతో నాంపల్లి మెట్రో పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతున్న పరిస్థితి. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భక్తుల కోసం చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా వైద్య, అగ్నిమాపక శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం 3 హెల్త్ క్యాంప్‌లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం




5 అంబులెన్సులను సిద్ధం చేశారు. అస్వస్థతకు గురైన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించనున్నారు. అవసరమైతే ఉస్మానియా ఆస్పత్రికి తరలింపుకు ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బందితో హెల్త్ టీమ్ 24 గంటలూ అప్రమత్తంగా ఉండనుంది. భద్రతా చర్యల్లో భాగంగా 3 ఫైర్ ఇంజిన్లు అందుబాటులో ఉన్నాయి. భారీ జనసందోహం నేపథ్యంలో ప్రత్యేక అత్యవసర సేవలను ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను అధికారులు కల్పించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం తరఫున లక్షకు పైగా చేప పిల్లల ఏర్పాటు చేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే దాదాపు 50 వేల మంది నాంపల్లి ఎగిపూర్తయ్యాయి. ప్రభుత్వం తరఫున లక్షకు పైగా ్జబిషన్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. (సోమవారం) సాయంత్ర ం 7 గంటల నుంచే క్యూలైన్లలో ఉండనున్నారు. రాత్రి 9 గంటల 1 నిమిషానికి చేపమందు పంపిణీ ప్రారంభంకానుంది. శుభ ముహూర్తం ప్రకారమే చేపమందు పంపిణీని నిర్వాహకులు ప్రారంభించనున్నారు. ఉబ్బసం, ఆస్తమా బాధితులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. భద్రత, వైద్య సదుపాయాలు, తాగునీటి ఏర్పాట్లతో అధికారులు సిద్ధమయ్యారు. చేపమందు పంపిణీ నేపథ్యంలో నాంపల్లి పరిసరాల్లో ప్రత్యేకంగా నిబంధనలు విధించారు.

# రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం.. డిప్యూటీ కలెక్టర్‌పై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్, జూన్ 8: తెలంగాణ రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. హౌసింగ్ బోర్డు భూముల పరిశీలన సమయంలో రాము నాయక్ చేసిన భారీ అక్రమాలు బయట పడ్డాయి. బహిరంగ మార్కెట్‌లో గజం రూ.2 లక్షలకు పైగా విలువ చేసే హైకోర్టు 5-6 గేట్ల మధ్య ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు అధికారులు తేల్చారు. ఇందిరమ్మ ఇండ్ల స్థలాల్లోనూ అక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలనలో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ భూములను కాజేయడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ దందాలకు పాల్పడిన అధికారులపై ఉక్కు పాదం మోపుతామని, ప్రభుత్వ ఆస్తులను దోచుకునేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తావని మంత్రి స్పష్టం చేశారు. రాము నాయిక్‌పై 2016 నుంచే వివిధ కేసులు ఉన్నట్లు




తెలుస్తోంది. విజయనగర్ కాలనీ భూ వ్యవహారాలు, తుల్జాగూడ, లక్ష్మీగూడ, మహబూబ్‌గంజ్ ప్రాంతాల్లోని భూముల అక్రమ రిజిస్ట్రేషన్లపై అధికారులు విచారణను ముమ్మరం చేశారు. సబ్ రిజిస్ట్రార్ల పాత్రపై కూడా దర్యాప్తు జరుగుతోంది. అక్రమ సేల్ డీడ్‌లను రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూ దందాకు సహకరించిన ఓ సూపరింటెండెంట్‌ను రెవెన్యూ శాఖ డిస్మిస్ చేసింది. మరో సూపరింటెండెంట్ బోనా నాయక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. భూకబ్జాలపై అధికారులు ప్రత్యేక పెట్టగా.. తీగ లాగితే డొంక కదిలినట్లు భూ దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

# పద్ధతి దాటి మాట్లాడితే.. మేమూ మాట్లాడాల్సి వస్తుంది

హైదరాబాద్, జూన్ 08: ఇటీవల తెలంగాణలో రాజకీయాలు వాడీ వేడిగా కొనసాగుతున్నాయి. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఏబీఎన్‌తో డీకే అరుణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎవరి అబ్బా జాగీరు కాదని.. ఇక్కడ ఎవరైనా తిరగొచ్చని ఆమె స్పష్టం చేశారు. మమ్మల్ని తెలంగాణలో తిరగనివ్వమనడానికి రేవంత్ రెడ్డి ఎవరని ప్రశ్నించారు. రేపటి నుంచి తామే ముఖ్యమంత్రిని రాష్ట్రంలో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. పదవిలోకి వచ్చే ముందు తనకు రాజకీయాలు అవసరం లేదని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు రోజూ రాజకీయాలే పరమావధిగా బతుకుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. గతంలో కేంద్రంతో కోట్లాడిన కేసీఆర్.. బొక్కబోర్లా పడ్డారని, కేంద్రంతో అనవసరంగా తలపడితే రేపు రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుందని డీకే అరుణ హెచ్చరించారు.



ముఖ్యమంత్రి పద్ధతి దాటి మాట్లాడితే తాము కూడా అదే స్థాయిలో సమాధానం చెప్పాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ తనకు అపాయింట్‌మె ంట్ ఇవ్వడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని.. కానీ వాస్తవానికి తెలంగాణలో తమ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎన్నిసార్లు అడిగినా ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదనే నిజాన్ని ఆమె గుర్తు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డికి ఒక రూల్, ఢిల్లీలో తమకు డీకే అరుణ వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం రేవంత్ మాట్లాడారు అందులో తప్పేముంది

హైదరాబాద్, జూన్ 08:

బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. అబద్ధాలు ప్రచారం చేసే వారికి గరుడ పురాణంలో శిక్ష ఖరారు చేస్తారన్నారు. హరీశ్ రావు శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. హెడ్ లైన్స్ కోసం హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. 150 మీటర్లకు తుమ్మిడిహెట్టి



నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం దానిని పట్టించుకోలేదని ప్రభుత్వ విప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ నేత సీహెచ్ విద్యాసాగర్ రావు ఉన్నారని గుర్తు చేశారు. ఆయన్ని కూడా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో 600 ఎంజీడీ వాటర్ సప్లై హైదరాబాద్ మహానగరానికి ఉందన్నారు. పదేళ్ళలో ఒక్క ఎంజీడీ వాటర్ కూడా హైదరాబాద్‌కు బీఆర్ఎస్ తీసుకురాలేదని ఆయన చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి కెనాల్ నిర్మాణం చేయకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీఆర్‌లో సగం బడ్జెట్ కూడా ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులు చేయడం సాధ్యమా? అని తెలంగాణ ప్రభుత్వ వీప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. భూబకాసురల విషయంలో హైడ్రా.. హిట్లర్ అని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభివర్ణించారు. హిట్లర్ కంటే కఠినంగా ఉంటామని బీఆర్ఎస్ హిట్లర్ అని యెన్నం శ్రీనివాస్ తెధినేత కేసీఆర్ గతంలో వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఆ సమయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. నాడు కేసీఆర్ మాట్లాడిన మాటలనే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని స్పష్టం చేశారు. అందులో తప్పేముందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రశ్నలు సంధిస్తున్న బీఆర్ఎస్ నేతలకు శ్రీనివాస్ రెడ్డి చురకలంటించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..